


# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఆగస్ట్ 5 2025 | సంపుటి :0 | సంచిక :291 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

**హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు**

**047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ**

**లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**

లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు.

అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..

2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని,

హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. 2లో

## రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?



2లో..

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

**బిజెపి తీరుపై మండిపడ్డ పిసిసి యీఫ్ మహేశ్ గౌడ్**



రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. వివరాలు 2 లో..

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు



**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**


కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.

మిగతాది 2లో

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టారు: మంత్రి ఉత్తమ్

- » కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 84 వేల కోట్ల అప్పులు అధిక వడ్డీలతో తీసుకుందని ఆయన తెలిపారు.
- » రూ. 38 వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారని ఆయన ఆరోపించారు.
- » మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టామని, రాజకీయ అంశాలు లేకుండా విచారణ జరపాలని కోరామని ఆయన చెప్పారు.

వివరాలు 2 లో..



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ




మిగతాది 2లో

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

మిగతాది 2లో

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కరపత్రం ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 4**

సోమ వారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి’

**భిక్నూర్ ఆగష్టు 04 కరపత్రం ప్రతినిధి ప్రతినిధి**

మండల కేంద్రంలోని జంగంపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ భిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ తెలియజేశారు సోమవారం జంగంపల్లిలో కరపత్రాల ద్వారా కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అన్ని వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లారం కాలనీ వాసుల కరెంటు కష్టాలు తీర్చాలని పండూరి వీరబాబు డిమాండ్

**కరపత్రం ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

దమ్మపేట గ్రామం మల్లారం మోడల్ కాలనీ వాసులు కొచ్చిన కరెంటు కష్టాలు రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం దిమ్మ కట్టారు ఈ దిమ్మ మీద కరెంట్ ట్రాన్స్ఫారం తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఈరోజు వరకు కట్టబడిన దిమ్మమీద కనుమరుగైన కరెంటు ట్రాన్స్ఫారం తీసుకొని రాని పరిస్థితి త్వరలో కరెంటు ట్రాన్స్ఫారం తీసుకొస్తామని చెప్పిన అధికారులు మాట దాటి పోతున్న వైనం కనబడుతుంది కాలనీకి వచ్చిన కరెంటు ట్రాన్స్ఫారం వేరేచోటకు దారి మళ్లించారని గ్రామవాసులు మాట్లాడుకుంటున్నారు తక్కువ వోల్టేజ్ కరెంటుతో ఇంట్లో టీవీలు ఫ్యాన్లు కూలర్లు మిక్సీలు కాలిపోతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు ఆ ట్రాన్స్ఫారం ఎక్కడ ఏర్పాటు చేశారు తెలియదు కానీ అధికారులు స్పందించి స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ కాలనీవాసులు కష్టాలు తీర్చాలని ట్రాన్స్ఫారం వెంటనే తీసుకొచ్చి ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండురి వీరబాబు డిమాండ్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రగతిశీల మహిళా సంఘ అధ్యక్షురాలు గంగాధర్ నాగమణి.

# రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?

మొదటిపేజీ తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వేర్వేరుగా రాష్ట్రపతి భవన్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే . ఈ వరుస భేటీలపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోయినప్పటికీ.. పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసమేనంటూ సోషల్‌మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి ఆరేళ్లు పూర్తవుతున్న తరుణంలో జరిగిన భేటీలతో ఈ తరహా చర్చ మొదలైంది.


బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతి ని ప్రధాని మోదీ కలవడం ఇదే తొలిసారి. తర్వాత కొన్ని గంటలకు తర్వాత అమిత్ షా కూడా ముర్ముతో సమావేశమయ్యారు. హోంమంత్రి తర్వాత జమ్మూకశ్మీర్ నేతలను వచ్చి కలిశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే 370 ఆర్టికల్‌ను కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. సరిగ్గా ఆ తేదీకి రెండు రోజుల ముందే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. కచ్చితమైన గడువు నిర్దేశించనప్పటికీ.. రాష్ట్రహోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఇద్దరూ హామీ ఇచ్చారు. ఇక, బిహార్ ఓటర్ల జాబితాపై జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రత్యేక చర్చ కోసం పార్లమెంటులో విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అటు ప్రధాని.. ఇటు హోంమంత్రి రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

డబ్బుల కోసం అడ్డదారులు.. కశ్మీర్‌లో నయా సోషల్ మీడియా దందా!

ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు రాజ్యాంగబద్ధమేనని 2023లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. “అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదు. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది” అని స్పష్టం చేసింది. కాగా.. జమ్మూకశ్మీర్ కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

“2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను. నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను. అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి.. లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమోషన్ వచ్చింది. త్వరలో నాకు ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్నా. దీన్ని సరిదిద్దడానికి ఎక్కువ సమయం పట్టదనుకుంటున్నాను” అని మోదీని ఒమర్ నేరుగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టారు: మంత్రి ఉత్తమ్



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు.

“మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటుపై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ప్లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది.

### ఆ లేఖ వెనుక దురుద్దేశాలు

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు.

### సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు

ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ పేర్కొంది”అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరఫున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు.

ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

మొదటిపేజీ తరువాయి

మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు.

ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు

నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -వ వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -వ వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -వ వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ- మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు.

## సంగెంలో గోపూజ శుభారంభం



**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల ప్రతినిధి**
కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయంలో సోమవారం గోపూజ కార్యక్రమాన్ని శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గోమాతను పూజించడం ద్వారా సంతానప్రాప్తి కలుగుతుందని గ్రామస్థులు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, దేవస్థాన ఛైర్మన్ మాధవ్ రెడ్డి, ట్రస్ట్ అధ్యక్షుడు బోగ రవి, వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ బాబు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఏపీఎంగా ఎ. శంకర్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఇబ్రహింపట్నం మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఎ. శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాదారణ బదిలీలో భాగంగా కోరుట్లలో పని చేస్తున్న ఆయన ఇబ్రహింపట్నం కు వచ్చారు. గతంలో ఇక్కడే పనిచేసిన శంకర్ మెడిపెల్లి మండలానికి బదిలీ అయ్యారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎ. శంకర్‌ను సిబ్బంది హర్షంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల**
కథలాపూర్ మండల కేంద్రం సహా 18 గ్రామాల్లో సోమవారం బీజేపీ బూత్ అధ్యక్షులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామీణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం, BRS ప్రభుత్వానికి కొనసాగింపు అని మీడియాకు తెలిపారు.మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల కోసం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసిందని వివరించారు. అన్నదాతలకు, యువతకు, ఆడ పిల్లలకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఐకేపీ ఏపీఎం ను సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ఛాంబర్‌లో సోమవారం ఐకేపీ ఏపీఎం శ్రీ ఏ.శంకర్‌ను కళాశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కే. వేంకయ్య మాట్లాడుతూ, శంకర్ మహిళా సంఘాల అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని, ఆయన తాజాగా కోరుట్ల నుంచి ఇబ్రహీంపట్నం మండలానికి బదిలీ అయినట్టు తెలిపారు.

## మేడ్చల్ లో రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- వేదిక: GNR కన్వెన్షన్ హాల్, అత్వెల్లి,మేడ్చల్.. తేదీ: 5 ఆగస్ట్ 2025







**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ఈరోజు, మంగళవారం తేదీ 05.08.2025 రోజున మేడ్చల్ నియోజకవర్గ కొత్త రేషన్ కార్డులు మరియు మెంబర్ అడిషన్ లబ్దిదారులకు సాంక్షన్ ప్రొసీడింగ్స్ మరియు కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరుగుతుందని కావున సంబంధిత వ్యక్తులందరూ మేడ్చల్ మండల అత్వెల్లి గ్రామం లోని GNR కన్వెన్షన్ హాల్ లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని మేడ్చల్ తహసీల్దార్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారం అందించారు.

# కబ్జా కోరల్లో కోరుట్ల బురుజులు

- కోరుట్ల కోట బురుజులు వాటి స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తేవాలి
- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులు కోనేరును కాపాడాలని మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలంలో చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరసిల్లున కోట బురుజుల స్థలాలు ఈరోజు అన్యాక్రాంతం అవుతు అక్రమ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని అన్నారు. ఈ భూములను రక్షించి ప్రభుత్వ అధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు పిర్యాదు చేశారు.

సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు.

కోట బురుజులకు సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమద్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్, అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎం.డి మౌలానా, భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఈ స్థల పరిరక్షణకు చట్టపరమైన, న్యాయపరమైన, క్షేత్ర పరమైన పోరాటాలకు కోరుట్ల ప్రజలంతా కలిసి ఉద్యమం నడపడానికి సమాయత్తమవుతున్నారని పేట భాస్కర్ అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా కరీంనగర్ లలో కొత్త క్యాంప్ కార్యాలయం ప్రారంభం

- ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అడుగు ముందుకు వేసిన మంత్రి





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఆగష్టు 04**
కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలోని పొన్నం కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, ఇతర ప్రముఖ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,కరీంనగర్ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించాం. ప్రజలు తమ సమస్యలు, విజ్ఞాపనలు, ముఖ్యమంత్రి సహాయ నిధి, వైద్య అవసరాలు, విద్యార్థులకు, మహిళలకు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందించేందుకు ఇది ఒక ప్రధాన కేంద్రంగా పని చేస్తుంది అని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలు చేసిన చట్టానికి రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు త్వరలో ఢిల్లీ వెళ్లనున్నట్టు తెలిపారు..తెలంగాణ ఉద్యమం సమయంలో పార్టీలకతీతంగా అందరం ఎలా కలసి పనిచేశామో, ఇప్పుడు కూడా బీసీలకు న్యాయం జరగాలన్న దిశగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు .కేంద్రంలోని బీజేపీ బీసీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ చట్టానికి మద్దతుగా కార్యాచరణ చేపట్టి అమలులోకి తీసుకురావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి.



**కరపత్రం ప్రతినిధి పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
ఎత్తిపోతల పథకం ప్రారంభం చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సత్యం దూరమైన మాటలు కాంగ్రెస్ పార్టీ పైన సభకు వచ్చిన మంత్రుల పైన అవగాహన లేకుండా మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం కేడిట్ కెసిఆర్ కు దక్కుతుందని అవగాహన లేకుండా మతి స్థిమితం లేని విధంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని. అసలు 2018 పథకం ప్రారంభం చేసిన తర్వాత ఎమ్ఎల్ఎ గా వున్న చందర్ గారు మీకు ప్రజల పై చిత్తశుద్ధి వుంటే మీ హయాంలో ఎందుకు పథకం పూర్తి చేయలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న గారు అపోచ్ కాలువ నిర్మాణం, ఎలక్ట్రానిక్ పానల్ పనులు, సబ్ స్టేషన్ పనులు పూర్తి చేసి పోయిన యాసంగి పంటకు నీరు ఇచ్చిన ఘనత ఎమ్ఎల్ఎ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న గారిది కాంగ్రెస్ పార్టీది. అలాగే అంతర్గమ్ మండలం కేంద్రంలో ఎమ్మార్ఓ ఆఫీసు కోసం 50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా భవనం నిర్మాణం జరుగుతుంది. అలాగే రామగుండం నియోజకవర్గం మొత్తం 6500 తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది రాజ్ ఠాగూర్ అన్న గారిది మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మి హయాంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. నియోజకవర్గం మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చిన ఘనత ఎమ్ఎల్ఎ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్న గారిది. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది. అలాగే మాజీ ఎమ్మెల్యే గారు అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి డిఎమ్ఎఫ్టి 2000 కోట్ల రూపాయలు ఈ ప్రాంతం నుండి సిరిసిల్ల, సిద్ధపెట్, గజేల్ పోయినాపుడు ఎ గుడ్డి గాడిద పలు తొమిరూ మాజీ ఎమ్మెల్యే గారు మీరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పై సోయి లేని మాటలు సత్యం దూరమైన మాటలు మాట్లాడటం మానుకోవాలని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పక్షాన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారిని హెచ్చరిక జారీ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో మారేపల్లి సాగర్, జి కిషోర్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటున్నరు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ?జై కాంగ్రెస్ పార్టీ ?

## పడగల్ గ్రామంలో కరెంట్ సమస్య ను పరిష్కరించండి

- మొక్కజొన్న పంట ఎండిపోయే పరిస్థితి ఉంది
- రైతులకు ఇబ్బంది కాకుండా చూడండి
- ఎలెక్ట్రిసిటి SE తో ఫోన్ లో మాట్లాడిన మాజి మంత్రి ఎమ్మెల్యే వేముల

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో సాగు కు కరెంట్ సరఫరా సమస్యతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎలెక్ట్రిసిటి తో ఫోన్ లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.మూడు రోజుల క్రితం గ్రామంలో పంటలకు అసలు కరెంట్ లేదని అలాగే గత రెండు రోజులుగా ఒక వైపు ఆరు గంటలు మరో వైపు ఆరు గంటలు కరెంట్ ఇస్తున్నారని,దీనివల్ల పంటలకు నీరు సరిగ్గా అందక మొక్కజొన్న పంట ఎండిపోయే ప్రమాదం ఉంది అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.రైతులందరు సబ్ స్టేషన్ వెళ్లి అధికారులను అడిగితే లో ఓల్టేజ్ సమస్య అని, 3 కెపాసిటర్ సేల్స్ , 4 బ్యాటరీ లు ఉంటే సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారన్నారు. వెంటనే మెటీరియల్ సప్లై చేసి కరెంట్ సమస్య త్వరితగతిన పరిష్కరించి రైతులకు కరెంట్ ఇబ్బంది లేకుండా చూడాలని ని ఎమ్మెల్యే ఆదేశించారు.



# అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం

**- కమీషనరేట్ పరిదిలో 193 మంది విముక్తి..18 కేసులు నమోదు**
**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 04:** అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతమైందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా చిల్డ్రన్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీంలు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో (193) మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-52, బాలికలు-19 మొత్తం మంది-71, ఆరు కేసులు నమోదు చేసి 08 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించారు. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-84, బాలికలు-38, మొత్తం మంది-122 మంది, 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

# కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్వి నాయకులు





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 4**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో అభిమానులు బిఆర్ఎస్వి,బిఆర్ఎస్ యూత్, అభిమానులు , ఘనంగా నిర్వహించారు జమ్మికుంట బొమ్మల గుడిలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి మహానదాన కార్యక్రమాన్ని చేశారు. అనంతరం గాంధీ చారస్తాలో బిఆర్ఎస్ యూత్ మరియు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పింగిలి రమేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి 30 దశాబ్దాల నుండి రాజకీయాల్లో ఉండి ప్రజల పక్షాన నిలబడి పార్టీలకతీతంగా ప్రజల మనసును గెలుచుకున్న నాయకుడని కొనియాడారు, 30 దశాబ్దాల రాజకీయాల్లో టిడిపిలో సామాన్య కార్యకర్తగా ముద్దసాని దామోదర్ రెడ్డి శిష్యునిగా తన ప్రస్థానం మొదలుపెట్టి విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా సేవలందించి ప్రారంభమైన తన రాజకీయ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రజా ప్రతినిధిగా పలు పదవులు చేపట్టి అంచెలంచలుగా ఎదుగుతూ రమేష్ తన జీవితంలో ఇప్పటివరకు చేపట్టిన పదవులన్నిటికీ వన్నెతెచ్చారని తన పదవి కాలంలో ప్రజల శ్రేయస్సు అందేలా కృషి చేశారని అన్నారు కార్మిక, కర్షక ,పక్షపాతిగా నిలిచి ప్రజల మన్నలను పొందారని జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులుగా, హుజురాబాద్ ఆర్టీసీ డిపో కమిటీ చైర్మన్గా, అమాలి కార్మికుల సంఘం అధ్యక్షునిగా, అతిపెద్ద జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్గా ఇప్పుడు కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు రాష్ట్రమంతా జమ్మికుంట వైపు చూసేలా మేడే సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పింగళి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేకమైన వని రాష్ట్ర మొత్తం జమ్మికుంట వైపు చూసేలా హమాలీ కార్మిక సంఘాలతో అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించారని హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కార్మికులకు ఎన్నో సేవలు అందించారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచి ప్రజల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారూ. పైసా అవినీతికి తావు లేకుండా వ్యాపారస్తుల మెప్పు పొందిన పింగిలి రమేష్

# మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ ఘనంగా సన్మానించిన కుల బాంధవులు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 4**
జమ్మికుంట మున్నూరు కాపులకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని ,మున్నూరు కాపులు విద్య ,ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ,ఆవశ్యకత ఎంతైనా ఉందని మున్నూరుకాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఏ బూసి శ్రీనివాస్ ఎన్నిక కాగా, సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం మిగతా కులాలతో పోలిస్తే అత్యధికంగా ఉందన్నారు. అయినా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా చిన్న చూపు చూడడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఖ్యాపరంగా తమకు రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా అన్ని పార్టీలు మున్నూరు కాపు కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్నూరు కాపులు తమ పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. మున్నూరు కాపులు అందరూ ఐకమత్యంతో ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు ఏ బూసి రమేష్, పొనగంటి కుమారస్వామి, ఏ బూసి రాజు, పొనగంటి శ్రీధర్, ఏ బూసి శ్రీనివాస్, హను మాండ్ల రమేష్, ఏ బూసి శ్రీనివాస్ పల్లె, ఏ బూసి విశ్వంధర్, చాకినేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల (బాలికలు)లో వైద్య శిబిరం







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 4**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల మైనార్టీ గురుకుల పాఠశాల (బాలికలు) లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి దగ్గు జలుబు చిన్న చిన్న సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది, జ్వరంతో బాధపడుతున్న నలుగురు విద్యార్థినిలకు రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది, ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి,మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, మైనార్టీ గురుకుల పాఠశాల (బాలికలు) ప్రిన్సిపాల్ నదియా ఫర్నాజ్, స్టాఫ్ నర్స్ రాణి,ఏఎన్ఎం రమాదేవి,ఆశా కార్యకర్త సరిత,శైలజ మరియు ఉపాధ్యాయులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# నూతన కార్యవర్గం ఎన్నిక



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 04:**
గోదావరిఖని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అప్రైజర్స్ ఎస్బిఐ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వహించారు. అప్రైజర్స్ అధ్యక్షులుగా నాంపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల కనకాచారి, కోశాధికారిగా వూట్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా పొడిశెట్టి లక్ష్మణమూర్తి, ఉపాధ్యక్షులుగా కాసర్ల రాజమౌళి, సహాయ కార్యదర్శిగా ఏలేశ్వరం రాజశేఖర్, వంగల శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లు మారుపాక ప్రవీణ్, కటుకోజ్వల సంతోష్, సిరికొండ సురేష్, బొజ్జ శ్రావణ్, రంగు దయానంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు తమ నియమకానికి సహకరించిన పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింబాకు బంగారు పతకం

**- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ సింబా ఎంపిక**
**- అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఆగస్టు 04:**
వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏఆర్హెడ్ కానిస్టేబుల్ ఎం.వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా సింబా ఎంపికైంది. సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయంలో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పర్యవేక్షణతో నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థ పరిస్థితి పై స్పందించిన అధికారులు



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థ తో ప్రమాదాపరిస్థితిలో ఉన్న విషయమై చిన్నారి విద్యార్థులు ఇబ్బంది పడుతున్న ఉదాంతాన్ని చిన్నారి విద్యార్థుల ద్వారా సమాచారం రావడంతో సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత, ప్రాథమిక పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను, స్కూల్ బిల్డింగ్ ను ప్రత్యక్షంగా పర్యవేక్షణ జరిపి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించుటకు జిల్లా ఉన్నత అధికారులకు దృష్టికి పంపుటకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నివేదించుటకు చర్యలు తీసుకొనుట భాగంలో స్థానిక సంబంధిత అధికారుల తో సమీక్షించి స్థానిక మండల విద్యాధికారి నివేదిక ప్రకారం తగు చర్యలు తీసుకుంటున్నామని నూతన స్కూల్ నిర్మాణానికి కోటి రూపాయలు సాంక్షన్ అయినయని సమస్య పరిష్కరిస్తామని తేదీ 04 . 08 .2025 రోజున సమీక్ష సమావేశంలో మండల విద్యాధికారి తారా సింగ్ సంబంధిత అధికారులు న్యాయమూర్తికి వెల్లడించడం జరిగింది. ఇట్టి సమస్యపై ఎం.ఈ. ఓ, డిప్యూటీ ఏ.ఈ, త్వరిగత్తిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని న్యాయమూర్తి ఆదేశించడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్